కూలిన ఇండ్లను పరిశీలించిన ఎమ్మెల్యే

కూలిన ఇండ్లనుప రిశీలిస్తున్న ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి

బిజినేపల్లి, మే 28 : మండలంలోని కల్వకుంట్ల తండాలో రెండురోజుల క్రితం గాలివాన భీభత్సానికి కూలిన ఇండ్లను మంగళవారం ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి పరిశీలించారు. పూర్తిగా నేలమట్టం అయిన ఇండ్ల బాధితులను పరామర్శించి ఓదార్చారు. ప్రభుత్వ పరంగా ఆర్థికసహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట మాన్యానాయక్, అమృత్‌రెడ్డి, నసీర్, పాషా, తిరుపతయ్య తదితరులు ఉన్నారు.

విద్యుత్ మరమ్మతు పనులను త్వరగా చేపట్టాలి

విద్యుత్‌పున రుద్ధరణప నులనుప రిశీలిస్తున్న ఎస్ఈ

- ఎస్ఈ లీలావతి

బిజినేపల్లి, మే 28 : రెండురోజుల క్రితం గాలివానకు ధ్వంసమైన విద్యుత్ స్తంభాల లైన్లను వెంటనే పునరుద్ధరించి ప్రజలకు విద్యుత్ సౌకర్యాలు అందించాలని జిల్లా విద్యుత్‌శాఖ ఎస్ఈ లీలావతి అన్నారు. మంగళవారం మండలం కేంద్రంలో విద్యుత్ సిబ్బంది చేస్తున్న మరమ్మతుపనులను పరిశీలించారు. పూర్తిస్థాయిలో విద్యుత్ అందించేందుకు యుద్ధప్రాతిపదికన పనులుచేపట్టాలని ఆదేశించారు. పనుల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పూర్తిస్థాయిలో సిబ్బంది క్షేత్రస్థాయికి వెళ్లి విద్యుత్ ప్రమాదాలు జరిగిన ప్రదేశాల్లో కొత్త స్తంభాలను ఏర్పాటు చేసి విద్యుత్‌ను పునరుద్ధరించాలని సూచించారు. ఆమె వెంట ఏఈ మహేశ్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

దివ్యాంగులకు జాబ్ మేళా ఏర్పాటు చేయాలి

నాగర్‌కర్నూల్, మే 28 : జిల్లాలో దివ్యాంగులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ప్రత్యేక జాబ్‌మేళాను దివ్యాంగుల సంక్షేశాఖ ఏర్పాటు చేయాలని మంగళవారం ఎన్‌పీఆర్‌డీ దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కోట్ల గౌతమ్ మంగళవారం ప్రకటనలో కోరారు. జిల్లాలో విద్యార్హతలు కలిగిన వందల మంది దివ్యాంగులు నిరుద్యోగులుగా ఉంటూ వయసు పెరిగిపోతూ ఇబ్బంది పడుతున్నారన్నారు. ప్రభుత్వ రంగంలో రోస్టర్ పాయింట్లు ఎక్కువగా ఉండటం వల్ల శారీరక దివ్యాంగులకు ఉద్యోగావకాశాలు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం రోస్టర్‌పాయింట్లను తగ్గించాలని కోరారు. అందుకు సర్వీస్ నిబంధనల్లో మార్పులు చేయాలని కోరారు. అందుకు చాలా సమయం పడుతుందని, ప్రభుత్వం ప్రత్యేకశ్రద్ధ పెట్టాల్సి ఉంటుందన్నారు. ఈ నేపథ్యంలో దివ్యాంగులకు ఉద్యోగాలు చేసే వయస్సు దాటిపోతుందన్నారు. అందువల్ల ప్రైవేట్ రంగంలో నైపుణ్య శిక్షణఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించే సంస్థలు ఉన్నాయని, వాటి సహకారంతో జిల్లా దివ్యాంగులశాఖ ప్రత్యేక జాబ్‌మేళా శిబిరాలు ఏర్పాటు చేయాలని కోరారు. దివ్యాంగుల్లో నిరుద్యోగ శాతం కొంతమేరకు తగ్గే అవకాశం ఉంటుందన్నారు. గతంలో గ్రామీణ అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక జాబ్‌మేళా, నైపుణ్యశిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేసేవారని, కొత్త జిల్లాలు ఏర్పడిన తర్వాత అలాంటి కార్యక్రమాలు చేయడం లేదన్నారు. వెంటనే మళ్లీ ప్రత్యేక జాబ్‌మేళాలు దివ్యాంగులకు నైపుణ్య కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని కోరారు.

లక్ష్యంతో ముందుకెళ్తే మంచి భవిష్యత్

- పేద విద్యార్థులకు అండగా ఉంటాం
- క్లాస్‌మేట్ క్లబ్ ఫౌండర్ రాఘవేందర్

మెరిట్ సాధించినవిదా ర్యార్థులనుస న్మానిస్తున్న క్లాస్‌మేట్‌క్ల బ్ సభ్యులు

అచ్చంపేట టౌన్, మే 28 : విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకొని ముందుకెళ్తే బంగారు భవిష్యత్ ఉంటుందని క్లాస్‌మేట్ క్లబ్ ఫౌండర్ రాఘవేందర్ అన్నారు. మంగళవారం అచ్చంపేటలోని టీఎన్‌జీవో భవనంలో టెన్త్ విద్యార్థులను సన్మానించారు. అచ్చంపేట డివిజన్‌లో 10/10 సాధించిన విద్యార్థులకు నిర్వహించిన సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. చదువుపై ఆసక్తి ఉన్న పేద విద్యార్థులకు తమ క్లబ్ ఎల్లప్పుడూ సహాయం చేస్తుందన్నారు. ఎంతోమంది విద్యార్థులకు మెడికల్, ఇంజినీరింగ్ విద్యను అందించేందుకు దాదాపు రూ.90లక్షలకు పైగా ఖర్చు చేశామన్నారు. వారంతా నేడు ఆర్థికంగా వృద్ధి చెంది ఇతరులకు సహాయపడే స్థాయికి ఎదిగారని గుర్తు చేశారు. కార్యక్రమానికి సహకరించిన ఓరుగంటి సాయిప్రసాద్, హకీం విశ్వప్రసాద్, దీప్తి శ్రవణ్‌కుమార్‌రెడ్డికి క్లాస్‌మేట్ క్లబ్ వారు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అచ్చంపేట డివిజన్ క్లాస్‌మేట్ క్లబ్ అధ్యక్షుడు పెద్ది మురళి, జిల్లా ప్రతినిధులు పరమేశ్వర్, ప్రసాద్, గోపాల్‌నాయక్, వెంకట్రాజ్, తాహెర్ పాషా, ఉమామహేశ్వర్, అచ్చంపేట ప్రతినిధులు శ్రీనివాస్, రమేశ్, వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నేడే విండో చైర్మన్ ఎన్నిక

తాడూరు, మే 28 : సింగిల్‌విండో చైర్మన్ ఎన్నిక బుధవారం మండల కేంద్రంలోని విండో కార్యాలయంలో నిర్వహిస్తామని సీఈవో ఆంజనేయులు మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఇంతకముందు విండో చైర్మన్‌గా ఉన్న సమ్మద్‌పాషా చైర్మన్ పదవికి రాజీనామా చేయడంతో ఈ ఎన్నిక నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమానికి విండో డైరెక్టర్లు అందరు ఎన్నిక కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
★ I, BRUNGI RATNAMALA, R/o: H.No. 22-40, Hanuman nagar, Kalwakurthy (M), Nagarkurnool (D), Hereby changed my name as MAMILLAPALLY RATNAMALA vide affidavite date: 25-05-2024.
NT-MBNR

WANTED
★అర్జెంట్‌గా హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ & ITI మెకానిక్స్ కావలెను. మంచి జీతం, వసతి సౌకర్యం కలదు. సంప్ర: 9392663777, 9246663777, 9290003999.
NT-339514-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

కౌంటింగ్ నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు

- నాగర్‌కర్నూల్ రిటర్నింగ్ అధికారి కలెక్టర్ ఉదయ్‌కుమార్
- కౌంటింగ్‌పై వీసీ ద్వారా ఎన్నికల ప్రధాన కార్యదర్శి వికాస్‌రాజ్ సమీక్ష

నాగర్‌కర్నూల్ నుంచి వీసీలో పాల్గొన్నరి టర్నింగ్‌అధి కారిఉ దయ్‌కుమార్,అధి కారులు

నాగర్‌కర్నూల్, మే 28 : లోక్‌సభ ఎన్నికల కౌంటింగ్ నిర్వహణ ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ అన్నారు. మంగళవారం జిల్లా రిటర్నింగ్, ఎన్నికల అధికారులతో హైదరాబాద్ నుంచి కౌంటింగ్‌పై సమీక్ష నిర్వహించగా నాగర్‌కర్నూల్ నుంచి జిల్లా ఎన్నికల అధికారి ఉదయ్‌కుమార్, అదనపు కలెక్టర్లు కుమార్‌దీపక్, సీతారామారావు, ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, నోడల్ అధికారులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ నుంచి వీసీ ద్వారా సమీక్షించారు. కౌంటింగ్ సందర్భంగా తీసుకుంటున్న చర్యలను ఎన్నికల ప్రధాన అధికారికి రిటర్నింగ్ అధికారి వివరించారు. రిటర్నింగ్ అధికారి ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ జూన్ 4న జరిగే ఓట్ల లెక్కింపును ఎన్నికలసంఘం మార్గదర్శకాలకనుగుణంగా పకడ్బందీగా నిర్వహిస్తున్నామన్నారు. నాగర్‌కర్నూల్ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని అసెంబ్లీ సెగ్మెంట్ వారీగా నెల్లికొండ వ్యవసాయ మార్కెట్ యార్డులో నాగర్‌కర్నూల్, కల్వకుర్తి, అచ్చంపేట, కొల్లాపూర్, వనపర్తి, అలంపూర్, గద్వాల అసెంబ్లీ సెగ్మెంట్ల ఈవీఎం యంత్రాలను స్ట్రాంగ్ రూమ్‌లో పలువురు అభ్యర్థుల సమక్షంలో సీల్‌వేసి పటిష్ట భద్రతను ఏర్పాటు చేశామన్నారు.

పారదర్శకంగా సీసీ కెమెరాలు, కేంద్ర బలగాల పహారాల ఎదుట కౌంటింగ్‌ను నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

నాణ్యతలేని బీటీ రోడ్లు

- ఇష్టారీతిగా పనులు చేస్తున్న కాంట్రాక్టర్లు
- కొరవడిన సంబంధిత అధికారుల పర్యవేక్షణ

నర్సాయపల్లి-లింగాల-తెల్కపల్లిబీటీ రోడ్డు

బల్మూర్, మే 28 : మండలంలోని కొండనాగుల నుంచి బాణాల, అచ్చంపేట-బల్మూరు ప్రధాన రోడ్డు నుంచి రామాజిపల్లికి వేస్తున్న బీటీ రోడ్ల నిర్మాణంలో నాణ్యతలేదని ఆయాగ్రామాల ప్రజలు మంగళవారం తెలిపారు. బీటీ రోడ్డుపై వాహనాలు వెళ్తుంటే గుంతలు పడడంతోపాటు పెచ్చులుగా లేస్తున్నదని పేర్కొంటున్నారు. పనులను సంబంధిత అధికారులు పర్యవేక్షించకపోవడం వల్లనే కాంట్రాక్టర్లు ఇష్టానుసారంగా, నాణ్యతలేకుండా పనులు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల మంగళకుంటపల్లి గేట్ నుంచి తుమ్మెన్‌పేట గేట్ వరకు, గతంలో నర్సాయపల్లి నుంచి లింగాల- తెల్కపల్లి ప్రధాన రోడ్డు వరకు, బాణాల - కొండనాగుల రోడ్డు, రామాజిపల్లి రోడ్ల నిర్మాణంలోనూ నాణ్యత లేదని ఆయాగ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. కాగా రహదారి నిర్మాణం కూడా గుంతలు గుంతలుగా ఉందన్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని పనులను నాణ్యతగా చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. కాంట్రాక్టర్‌ను వివరణ కోసం ప్రయత్నించగా అందుబాటులో రాలేదు.

విద్యార్థులకు న్యాయం చేయాలి

- ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రేమ్‌కుమార్

అచ్చంపేట టౌన్, మే 28 : ఇంటర్ ప్రశ్నపత్రాల వాల్యుయేషన్ తప్పులపై విచారణ జరిపి విద్యార్థులకు న్యాయం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రేమ్‌కుమార్ మంగళవారం ప్రకటనలో కోరారు. ఇంటర్ బోర్డ్ అధికారుల నిర్లక్ష్యం, అలసత్వం వహించి ప్రశ్నపత్రాలను తప్పుగా వాల్యుయేషన్ చేయడం వల్ల వేలాదిమంది విద్యార్థులకు నష్టం వాటిల్లిందన్నారు. మెరిట్ స్టూడెంట్‌కు ఫస్టియర్‌లో వచ్చిన మార్కులు, సెకండియర్‌లో వచ్చిన మార్కులకు సంబంధం లేకుండా ఉన్నదన్నారు. రీవాల్యుయేషన్, రీకౌంటింగ్‌తో పేపర్లు తెప్పించుకుని చూస్తే పేపర్ వాల్యుయేషన్‌లో చేసిన తప్పులు బయటపడ్డాయన్నారు. ఇష్టానుసారంగా పేపర్లు దిద్దారని, వచ్చిన మార్కులు ఒకటైతే ఆన్‌లైన్‌లో మరోలా మార్కులు వేశారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే వాల్యుయేషన్‌పై విచారణ జరిపాలని డిమాండ్ చేశారు.

అదనపుకట్నం కోసం వేధింపులు.. భర్తపై ఫిర్యాదు

తిమ్మాజిపేట,మే 28 : పెళ్లైన కొంత కాలం తర్వాత అదనపుకట్నం కోసం భర్త పెడుతున్న వేధింపులు ఎక్కువ కావడంతో తట్టుకోలేక భార్య పోలీసులకు ఫిర్యాదు చేసిన ఘటన చోటుచేసుకున్నది. ఎస్సై నరేందర్‌రెడ్డి తెలిపిన వివరాల మేరకు సునీతకు ఆరేండ్ల క్రితం మారేపల్లికి చెందిన బిక్షపతితో వివాహం చేశారు. కొంతకాలం జీవితం సాఫీగాసాగింది. కాగా వారికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ క్రమంలో డ్రైవర్‌గా పనిచేస్తున్న బిక్షపతి మద్యానికి బానిసై భార్యను అదనపుకట్నం తీసుకరావాలని వేధించేవాడని తెలిపారు. దీంతో సోమవారం భార్యపై అనుమానం వ్యక్తం చేస్తూ, అసభ్య పదజాలంతో దూషిస్తూ, దాడిచేసి కొట్టినట్లు ఎస్సై తెలిపారు. దీంతోపాటు గొంతునులిమి చంపేందుకు ప్రయత్నించాడని, అతనినుంచి తప్పించుకుని వచ్చిన ఆమె పోలీసులకు ఫిర్యాదుచేయగా, కేసునమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. నిందితుడిని అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

నేడు ఘంటసాల విగ్రహావిష్కరణ

వంగూరు మే 28 : మండలంలోని డిండిచింతపల్లిలో బుధవారం ఇందుర్తి కుటుంబం, ఘంటసాల అభిమానుల ఆధ్వర్యంలో సినీ గాయకుడు, సంగీత దర్శకుడు ఘంటసాల విగ్రహావిష్కరణ ఉంటుందని వెంకట్‌రెడ్డి మంగళవారం ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి రాష్ట్రరోడ్ల భవనాల ఈఎన్‌సీ ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ఇంటర్‌లో ప్రవేశానికి దరఖాస్తులు

లింగాల, మే 28 : మండలకేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఇంటర్ ఫస్టియర్‌లో ప్రవేశానికి దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ బాలస్వామి మంగళవారం ప్రకటనలో కోరారు. సాంఘిక సంక్షేమ కళాశాలలో ఎంపీసీ, బైపీసీ, ఎంఎల్‌టీ ప్రవేశాలకు అర్హులైన విద్యార్థులు ఈనెల 31వరకు ఆన్‌లైన్‌లో నిర్ణీత రుసుం చెల్లించి దరఖాస్తు చేసుకోవాలన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

నాగర్‌కర్నూల్, మే 28 : ఈ నెల 29వ ఆర్టీసీడిపోలో డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ దేవరాజు మంగళవారం ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ఆయా గ్రామాల ప్రయాణికులు, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, విలువైన సూచనలు,సలహాలు ఇవ్వాలని కోరారు. సమస్యలు ఉన్నవారు 9959226288 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

బల్మూరుకు కొత్త రేషన్ దుకాణాలు

- నాయకుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న ఆశావహులు
- పైరవీలకు తావివ్వొద్దంటున్న ప్రజలు

బల్మూర్, మే 28 : మండలంలో రేషన్ దుకాణాలను పెంచుతున్నట్లు ఇటీవల నిర్వహించిన మండల సమావేశంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ సూచించారు. ఈక్రమంలో గ్రామల్లోని అధికార పార్టీ నాయకుల ఇండ్ల వద్ద ఆశావహులు గంటల తరబడి తిరుగుతున్నారు. రేషన్ దుకాణాలు లేని గ్రామాలకు మొదటి ప్రాధాన్యం ఉంటుందని, మిగతా గ్రామాల్లో 250 రేషన్‌కార్డులకు ఒక రేషన్‌షాపు ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే సూచించారు. సంబంధిత అధికారులు ప్రణాళికలు తయారు చేసి నివేదికలను పంపాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ నేపథ్యంలో గ్రామాల్లోని అధికార పార్టీ నాయకుల ఇండ్ల వద్ద ఆశావహులు పడిగాపులు కాస్తున్నారు. కాగా పరీక్షల అనంతరం ఎక్కువ మార్కులు వచ్చిన వారికే ప్రాధాన్యం ఇవ్వాలని.. రాజకీయ నాయకుల పైరవీలకు తావు ఇవ్వకూడదని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ముఖ్యంగా వీరంరాజుపల్లి, గుడిబండ, చౌటతండా, రాంనగర్‌కాలనీ, పోలేపల్లి, ఇప్పకుంట గ్రామాలకు ఇప్పటివరకు రేషన్ దుకాణాలు లేవు. మిగతా గ్రామాల్లో 250-300కార్డులకు రేషన్ దుకాణాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటి నుంచే పైరవీలు ప్రారంభం కావడంతో ఆయా గ్రామాల్లో జోరుగా చర్చ జరుగుతున్నది.

బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం

మాట్లాడుతున్నచైల్డ్ లైన్‌కో ఆర్టినేటర్ ప్రమీల

లింగాల, మే 28 : బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని, అరికట్టేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని చైల్డ్ లైన్ కో-ఆర్టినేటర్ ప్రమీల అన్నారు. మంగళవారం మండలంలోని బాకారంలో చైల్డ్‌లైన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బాల్యవివాహాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలకు 18 ఏండ్లు, యువకులకు 21 ఏండ్లు నిండిన తర్వాతే పెండ్లి చేయాలన్నారు. ముఖ్యంగా బడీడు పిల్లలను పనిలో పెట్టుకుంటే జరిమానాతోపాటు జైలుశిక్ష ఉంటుందని హెచ్చరించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మ నోజ్‌కుమార్, గ్రామ మహిళలు, ఇతర సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలతో జాగ్రత్త ఉండాలి

ఉప్పునుంతలలో రైతులకుఅవ గాహనకల్పి స్తున్న ఏఈవో

ఉప్పునుంతల, మే 28 : వానకాలం సాగులో రైతులు నకిలీ విత్తనాల కొనుగోలులో జాగ్రత్తగా ఉండాలని ఏఈవో మంజుల సూచించారు. మంగళవారం దేవదారికుంట తండాలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పత్తి, మొక్కజొన్న విత్తనాల కొనుగోలులో జాగ్రత్తలు పాటించాలన్నారు. లైసెన్స్ ఉన్న డీలర్ల వద్దనే విత్తనాలను కొనాలని, తప్పనిసరిగా రసీదు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రఫీ, రతన్‌సింగ్, బాలూనాయక్, పూల్యా, సేవ్యా పాల్గొన్నారు.

నాణ్యమైన విత్తనాలు అమ్మాలి

కల్వకుర్తి, మే 28 : గ్రామీణప్రాంత రైతులకు గుర్తింపు పొందిన నాణ్యమైన విత్తనాలను విక్రయించాలని ఫర్టిలైజర్ దుకాణదారులకు ఏవో శ్రీలతలు సూచించారు. మంగళవారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పట్టణంలోని అగ్రోస్ రైతుసేవా కేంద్రం ఫర్టిలైజర్ దుకాణాన్ని ఏవో సందర్శించి దుకాణాల్లో ఉన్నవిత్తనాల ప్యాకెట్లను, వాటి తయారీ, తయారు చేసిన తేదీ, నాణ్యతలు తదితరాలను పరిశీలించి నమూనాలను సేకరించారు. నకిలీ విత్తనాలను విక్రయిస్తే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు.



ఫర్టిలైజర్‌దుకా ణంలోన మూనాలుసే కరిస్తున్నచేస్తున్న ఏవో

విధుల్లో నిర్లక్ష్యం వహించొద్దు

- సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి
- డీసీహెచ్ఎస్ రమేశ్‌చంద్ర

లింగాల, మే 28 : మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను మంగళవారం జిల్లా కోఆర్డినేటర్ ఆఫ్ హాస్పిటల్ సర్వీసెస్ డాక్టర్ రమేశ్ చంద్ర ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది పని తీరు, సౌకర్యాలను పరిశీలించారు. వర్షాకాలం ప్రారంభమవుతున్న క్రమంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలని, దవాఖానల్లో మందుల కొరత లేకుండా చూసుకోవాలని సిబ్బందికి సూచించారు. అదేవిధంగా విధుల్లో నిర్లక్ష్యం వహించొద్దని, సిబ్బందికి డ్రెస్ కోడ్‌ను అమలు చేయాలన్నారు. ప్రతి రోజూ ఓపీ ఏవిధంగా ఉంటుందనే విషయాన్ని వైద్యాధికారి శివశంకర్‌ను అడిగి తెలుసుకున్నారు.

సిబ్బందితో మాట్లాడుతున్నజి ల్లా కోఆర్డినేటర్

పద్మ పురస్కారాలకు దరఖాస్తు చేసుకోండి

- జిల్లా యువజన, క్రీడల అధికారి సీతారాం

నాగర్‌కర్నూల్, మే 28 : సామాజిక సేవా రంగంలో విశేష కృషి చేసిన వ్యక్తుల నుంచి పద్మ పురస్కారాలకోసం జిల్లా యువజన, క్రీడలశాఖ నాగర్‌కర్నూల్ జిల్లా వారు దరఖాస్తులకు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా యువజన, క్రీడల శాఖాధికారి సీతారాం ప్రకటనలో తెలిపారు. ఆర్ట్, సాహిత్యం, విద్య, క్రీడలు, వైద్యం, సామాజికసేవ, సైన్స్, ఇంజినీరింగ్, ప్రజావ్యవహారాలు, పౌరసేవ, వాణిజ్యపరిశ్రమ తదితర వాటిలో చేసిన కృషిని, సాధించిన లక్ష్యాలను 800 పదాలు మించకుండా https://padbaawards.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తును సమర్పించాలన్నారు. దరఖాస్తులను సంబంధిత ధృవపత్రాలతో 4సెట్లను జూన్ 1వ తేదీలోగా జిల్లా యువజన, క్రీడలశాఖ రూమ్‌నెంబర్ జీ1, జిల్లా కలెక్టర్ కార్యాలయం నాగర్‌కర్నూల్‌లో అందజేయాలని కోరారు. పూర్తి వివరాలకు https://padmaawards.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించాలని సీతారాం కోరారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

ఆర్థికసాయాన్నిఅం దజేస్తున్నబీఆ ర్ఎస్‌వీనా యకుడు గణేశ్

కల్వకుర్తి, మే 28 : మండలంలోని పంజుగులలో అనారోగ్యంతో మృతి చెందిన రాములు కుటుంబానికి మంగళవారం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.3వేలు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్‌వీ అధ్యక్షుడు గణేశ్, బాలయ్య, ప్రభాకర్, రాజేశ్, శ్రీకాంత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

మల్లేశ్‌గౌడ్ కుటుంబానికి స్నేహితులు అండ

వెల్దండ, మే 28 : ఇటీవల మృతి చెందిన కంటోన్‌పల్లికి చెందిన మల్లేశ్‌గౌడ్ కుటుంబానికి 2002-03లో జెడ్పీహెచ్ఎస్ మండల కేంద్రంలో పదో తరగతి చదివిన స్నేహితులు అండగా నిలిచారు. మల్లేశ్ కుటుంబాన్ని మంగళవారం పరామర్శించి రూ.32 వేలు నగదు ఆర్థికసాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో లక్ష్మి, సైదమ్మ, లక్ష్మణస్వామి, అమర్‌నాథ్, ఖాజ, శ్రీశైలంగౌడ్, మధు, దినేష్, వెంకటేశ్, రాజు, నాగరాజు తదితరులున్నారు.

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలి

కల్వకుర్తి, మే 28 : వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీవో దేవేందర్ సూచించారు. మంగళవారం మండలంలోని తర్నికల్, తర్నికల్‌తండా పంచాయతీలను ఆయన సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో, తండాలో పర్యటించారు. గ్రామాల్లో నెలకొనే సమస్యలను పంచాయతీ కార్యదర్శులు వెంటనే స్పందించి వాటిని పరిష్కరించాలన్నారు. నీటిని సరఫరా చేసే వాటర్‌ట్యాంక్‌లను పరిశుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ కలపాలన్నారు. ప్రతిరోజూ సేకరించే చెత్తను తడిపొడి చెత్తలుగా విభజించి వాటి ద్వారా ఆదాయాన్ని పొందేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలల్లోనే మెరుగైన విద్య



విద్యార్థులు, తల్లిదండ్రులతో మాట్లాడుతున్నఅధా ్యపకులు

తిమ్మాజిపేట, మే 28 : ప్రభుత్వ కళాశాలల్లో మెరుగైన విద్య లభిస్తుందనిప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు మంగళవారం మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు, పోతిరెడ్డిపత్తి, గొరిట, చేగుంట గ్రామాల్లో ఇటీవల పదో తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులను కలిసి కళాశాలలో చేరాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఉచితవిద్య, అనుభవజ్ఞులైన అధ్యాపకులు, విశాల తరగతి గదులు, శుద్ధమైన మంచినీరు, ప్రతివిద్యార్థిపై ప్రత్యేకశ్రద్ధ, ఎంసెట్ కోచింగ్, పాఠ్యపుస్తకాలు, సైన్స్‌ల్యాబ్, స్కాలర్‌షిప్ లాంటి సౌకర్యాలు ఉన్నాయని వారు వివరించారు. ప్రైవేట్‌కు వెళ్లి రూ.లక్షలఫీజు చెల్లించడం వృథాఅన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా హౌస్ ఆఫ్ ప్రేయర్ చర్చ్ వార్షికోత్సవం

అనురాధనుస న్మానిస్తున్నచర్చికమి టీసభ్యులు

అచ్చంపేట టౌన్, మే 28 : అచ్చంపేటలో హౌస్ ఆఫ్ ప్రేయర్ చర్చి 24వ వార్షికోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీబీఎం ట్రస్ట్ చైర్‌పర్సన్, అమ్రాబాద్ జెడ్పీటీసీ డాక్టర్ అనురాధ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమెను చర్చి కమిటీసభ్యులు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు.

ఘనంగా ఎన్టీఆర్ జయంతి

ఎన్టీఆర్ చిత్ర పటానికిని వాళులర్పిస్తున్నఅభి మానులు

నాగర్‌కర్నూల్, మే 28 : నందమూరి తారక రామారావు 101 జయంతి వేడుకలను జిల్లా కేంద్రంలో కందనూలు కళాసేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళుల ర్పించారు.కార్యక్రమంలో సత్యం, మురళీధర్‌రావు, రామ్మోహన్, సురేష్‌బాబు పాల్గొన్నారు.